# అంతర్యాం




—సుస్మితా రమణమూర్తి

కాలింగ్ బెల్ అదే పనిగా మ్రోగుతుండటంతో మురళి చదువుతున్న పుస్తకాన్ని టేబులు మీద పడేసి విసుగ్గా– ఎవరూ" అంటూ తలుపు తీశాడు

ఎదురుగుండా ఓ ముసలాయన్ని – పాతికేళ్ళ యువకుణ్ని చూసి – 'ఎవరు కావాలండీ" అంటూ అడిగాడు

'ఎప్పుడో చిన్నప్పుడు చూశాను బాగా పెద్దవాడివై పోయావు బాబూ' నీవు మా పద్మనాభం అబ్బాయివే కదూ" అంటూ ముసలాయన ఆప్యాయంగా పలకరించేసరికి మురళి ఆశ్చర్యపోతూ – లోపలికి రండి' అంటూ ఆహ్వానించాడు వారిని

నాన్నగారు స్నానం చేస్తున్నారండి' పది నిముషాల్లో పూజ అదీ కానిచ్చేసి వస్తారు అందాకా అలా కూర్చోండి అంటూ కుర్చీలు చూపించాడు తను

అలాగే బాబూ' వీడు మా అబ్బాయి శ్రీధర్ నేనెవరో నీకు గుర్తు లేదనుకుంటాను" నా పేరు చలపతి మీ నాన్నగారు నేను ఆ రోజుల్లో ఒకేసారి ఉద్యోగాల్లో చేరాం ట్రాన్స్‌ఫర్ల ప్రవాహంలో కొట్టుకుపోయి రిటైర్మెం తర్వాతగాని మనాలిక చెరుకోలేకపోయాను చలపతి కూర్చుంటూ చెప్పాడు

అప్పటికి చలపతిని గతంలో చూసినట్లు గుర్తు రాలేదు మురళికి

మా శ్రీధర్ బి ఇ ఎలక్ట్రికల్ పాసయ్యాడు బాబూ' నెపిలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుకి ఇంటర్వ్యూ వచ్చింది మీ నాన్నగారెప్పుడో నాకు రాసినట్లు గుర్తు నీవు కూడా నెపిలోనే పనిచేస్తున్నావు కదూ" చలపతి

నేవీలో చాలా డిపార్ట్‌మెంట్లున్నాయ్ మీ వాడికెందులో ఇంటర్వ్యూ వచ్చింది? మురళి

చలపతి చెప్పాడు

అలాగా! నేనూ అక్కడే పన్జేస్తున్నాను. వచ్చే వారంలో ఇంటర్వ్యూలు వున్నాయ్ పది పదిహేను రోజుల్లో అప్పాయింట్‌మెంట్ జరిగిపోతుంది "

**"నమస్కారమండీ! ఇంటర్వ్యూ బాగా చేయగల.** నన్న నమ్మకం నాకు బాగా వున్నప్పటికీ మిమ్మల్ని కలిస్తే మంచిదన్న అభిప్రాయంతో నాన్నగారు నన్నిలా తీసుకువచ్చారు మీ కథలు చాలా చదివాను ఈ మధ్యేమైనా క్రొత్త కథలు రాశారా? ప్రచురణకు స్వీకరించిన కథలేమైనా వున్నాయా?" శ్రీధర్ నోరు విప్పాడు

మురళి చురుగ్గా చూశాడు శ్రీధర్‌ని – పరిచయం లేకున్నా అంత కలుపుగోలుగా మాట్లాడేస్తున్నాడేమిటీ?– అంటూ స్వగతంలో ఆశ్చర్యపోతూ

"ఓ రెండు కథలు రావాల్సినవి వున్నాయండీ ఓ ప్రారంభ సంచికకు కథ పంపమంటే పంపాను ఆఫీసు తరపున రేడియో ప్రోగ్రాం సెట్ చేస్తున్నాను కబుర్లు చెప్పే వాళ్ళేగాని – కలం పట్టుకోగల సత్తా మా ఆఫీసులో ఎవరికి లేదు అన్నీ నేనే చూసుకోవాలి మురళి

మీ ఆఫీసర్ కథలు రాసేవాళ్ళని బాగా లైక్ చేస్తారట కదా? మా వాడికి కూడా కథలు రాసే అలవాటుంది శ్రీహరి – అన్న కలం పేరుతో పాతిక కథలు అచ్చయ్యాయ్ ఓ నాలుగు కథలకి బహుమతులు కూడా వచ్చాయ్ కార్టూనిస్టు కూడా సంగీతంలో కూడా ప్రవేశం వుంది మా వాడు పాడిన కొన్ని లలితగీతాలు రేడియోలో వచ్చాయ్ ముఖ్యంగా మా వాడికి స్టేజి నాటకాలంటే తెగ పిచ్చి వీడ్రాసిన నాటకాలు కొన్ని సమాజాలవాళ్ళు ప్రదర్శించారు కూడా '

కొడుకు ప్రతిభ గురించి చలపతి అలా చెప్పుకుపోతుంటే – శ్రీధర్ అదోలా ఫీలై – మా నాన్నగారి తత్వమే ఇంతండీ' గోరంతల్ని కొండంతలు చేసి చెబుతుంటారు కొన్ని కథలకి బహుమతులు వచ్చినంత మాత్రాన – ఆకాశవాణి ద్వారా కొన్ని నాటికలు – పాటలు ప్రసారాలైనంత మాత్రాన నేనేమీ పెద్ద రచయితను కాదు బహుమతులు రాని వాళ్ళంతా నాకంటే చిన్నవాళ్ళూ కాదు ' అంటూ అడ్డుపడ్డాడు

యూ ఆర్ వెరి కరెక్ట్! కొన్ని వందల కథలు రాసి కూడా బహుమతులు రాని రచయితలు చాలామంది వున్నారు మీరన్నట్లు వారు మంచి కథకులు కారని అనలేం! బహుమతులు రావడం కథలు ఎంపిక చేసేవారి అభిరుచుల మీద ఆదారపడి వుంటుంది మన అభిరుచి – వారి అభిరుచి యాదృచ్ఛికంగా కలిస్తే బహుమతి వస్తుంది సో పూర్తిగా అదృష్టం మీదే ఆధారపడి వుంటుంది మురళి

"అవునండీ!" శ్రీధర్.

ఏంట్రా మురళీ! ప్రొద్దునే ఇంట్లో సాహిత్య సభ పెట్టేసినట్లున్నావ్? పద్మనాభం లోపలినుంచి

## తల్లి

కన్ను పాప కన్న మిన్న
కన్నపాప తల్లికి
కన్నపాప సుఖముకన్న
మిన్న లేదు తల్లికి!

వెన్నపూస వంటి మనసు
ఎన్ని చూడ తల్లిది
సన్నజాజి వంటి తెలుపు
కన్న తల్లి హృదయము!

తన్ను తాను కాల్చుకొనును
కన్న పాప కోసమై
ఎన్ని బాధలైన ఓర్చు
కన్నతల్లి కల్పవల్లి!

పాప విడిచి బ్రతుకుటన్న
చావు సమము తల్లికి
పాప కొరకు చావైనా
జీవితమే తల్లికి!

— మేకా సుధాకరరావు

## 'అంతర్యం'

వసూ_ నవ్వుతూ అన్నాడు

'ఏమిట్రా, విశేషం!? . ఎప్పుడూ పిలిస్తేగాని రానివాడివి మీ వాడితో కలిసి మరి వచ్చావ్!? ..." చలపతిని, శ్రీధర్‌ని చూసి ఆశ్చర్యంగా అడిగాడు.

"ఏముంది? రిటైరైనా 'కృష్ణా, రామా' అంటూ నీ లా కూర్చోలేని ఫరిస్థితి కదా నాది మీ వాడిలా ఇంటర్ యింతర్వాత డిప్లొమో చేసి – ఏదైనా ఉద్యోగంలో చేరిపోయి వుంటే బాగుండేది. డిగ్రీ చదువో డిగ్రీ చదువో – అంటూ బి ఇ. వెలగపెట్టాడు. ఉద్యోగాల వేటలో వీడితో బాటు నేనూ తిరుగుతున్నాను " అంటూ శ్రీధర్ విషయం క్లుప్తంగా వివరించి చెప్పాడు చలపతి.

విషయం విన్న పద్మనాభం మురళి వేపు తన దృష్టిని సారించాడు ఈ వ్యవహారం సానుకూలపర్చే బాధ్యత నీదే – అన్న భావం ఉట్టిపడేలా.

"మా ఆఫీసర్‌కి సాహిత్యమంటే కాస్త పిచ్చి వుండటం వల్ల – నేను ఇంటర్వ్యూకి వెళ్ళినప్పుడు సెలక్షన్ బోర్డులో తనూ ఒక మెంబర్ కావడం వల్ల రికమండేషన్ లేకున్నా నాకు సునాయాసంగా ఉద్యోగం వచ్చింది ప్రస్తుతం మా ఆఫీసర్ ఆఫీసు పనిమీద హెడ్డాఫీసుకి వెళ్ళారు. వారొచ్చేలోగా మీ వాడి ఇంటర్వ్యూ అయిపోతుంది మిగతా ఆఫీసర్లకు కథల్రాసే వాళ్ళంటే మంచి అభిప్రాయంలేదు. ఆఫీసు సమయంలో కథల్రాసుకుంటారన్న చెడు అభిప్రాయం వుంది మా ఆఫీసరే గనక వుంటే పనిగట్టుకుని మన దగ్గరకు వచ్చినందుకు వీళ్ళ పనీ జరిగేది – మనకు మాటా దక్కేది "

మురళి తన అసహాయ స్థితిని – పరిస్థిని వివరించి చెప్పాడు

ఎంతో నమ్మకం పెట్టుకుని వచ్చిన తండ్రీ కొడుకులకు ఆశాభంగమైంది

'అలాగంటే ఎలారా? ఆ రోజుల్లో వీడి మావయ్యగారి మూలంగా ఇద్దరం ఒకేసారి ఉద్యోగాల్లో చేరగలిగాం అయిదారేళ్ళ నుంచి పన్జేస్తున్న వాడివై వుండి కూడా మీ ఆఫీసర్ లేడని తప్పుకుంటే ఎలా? మరొకరి ద్వారా పని జరిగేటట్లు చూడాలిగాని." పద్మనాభం

"మీరన్నట్లు మిగతా ఆఫీసర్లతో పరిచయం వున్నప్పటికీ ఇలాంటి వ్యవహారంలో నేనెప్పుడూ తల దూర్చలేదు మీరింతగా చెబుతున్నారు కాబట్టి కాదనలేను. స్సరే శ్రీధర్‌గారూ! మీరు ధైర్యంగా ఇంటర్వ్యూకి వెళ్ళి బాగా చేయండి ఉద్యోగం మీకు తప్పకుండా వచ్చేలా ప్రయత్నిస్తాను. ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకోండి. ఇంటర్వ్యూలో పొరపాటున కూడా మీరు రయితనని – కార్టూనిస్ట్‌నని – సింగర్‌నని పరిచయం చేసుకోకండి ఇప్పటి ఆఫీసర్లకి రచయితలంటే మంచి అభిప్రాయం లేదని గుర్తుంచుకోండి." మురళి

"అలాగేనండీ! బాగా ప్రిపేరయ్యాను ఇంటర్వ్యూ బాగా చేస్తాను." శ్రీధర్

"నీవు చెప్పినట్టే మా వాడు చేస్తాడు బాబూ! నీ మాట సాయం వుంటే మా వాడికి ఉద్యోగం వస్తుందన్న నమ్మకం నాకుంది. ఎవరికైనా ఏదైనా ముడుపు కట్టాల్సొచ్చినా ఓ అయిదువేల దాకా కట్టగలను. ఉద్యోగం మాత్రం వచ్చేలా చూడు " చలపతి అర్థింపుగా

'అలాంటి అవసరం లేదులెండి. మీరు ధైర్యంగా వుండండి. నేను చెప్పినట్లు మీ వాడు చేస్తే చాలు, మీ కోసం ఈ విషయంలో మరో ఆఫీసర్‌తో మాట్లాడి మీ వాడికి ఉద్యోగం వచ్చేట్లు చేస్తాను." మురళి

'చాలా సంతోషం బాబూ! నీకు చాలా శ్రమిస్తున్నాను. ఏమీ అనుకోకు మా అవసరం అలాంటిది " నొచ్చుకుంటూ చలపతి.

"ఇట్సాల్ రైట్! మా ఫాదరొకటి మీరొకటీ కాదు నాకు ధైర్యంగా వుండండి నేను బయటకు వెళ్ళిపోతున్నందుకు క్షమించండి మరో అరగంటలో సాహితీ సభొకటుంది నాకు వెళ్ళకపోతే బాగుండదు. నాన్నగారూ మీరు మాట్లాడుతూండండి. నేను బయటకు వెళుతున్నాను. మళ్ళీ కలుస్తానండీ! శ్రీధర్ విష్ యూ ఆల్ ద బెస్ట్!" అంటూ మురళి బయటకు




వెళ్ళిపోయాడు.

* * *

బాబూ, శ్రీధర్! ఓసారి మురళిగారింటికి వెళ్ళి రాకూడదూ? వివరాలేమైనా తెలుస్తాయి కదా?ఇంటర్వ్యూ జరిగి నెల రోజులు కావస్తోంది కూడాను!" శ్రీధర్ బయటకు వెళ్ళిపోబోతూంటే చలపతి కొడుక్కి సలహా పారేసాడు.

"వారిని కలియకుండా ఇంటర్వ్యూకి వెళ్ళి వుంటే బావుండేది. ఇంత జరిగింతర్వాత మళ్ళీ వారి ముఖం చూడ్డం అనవసరం!" శ్రీధర్ చికాగ్గా.

"ఏం జరిగింది!? ...." ఆశ్చర్యంగా చలపతి.

"మనం అనుకోనిది – ఎదరు చూడందే జరిగింది. ఇంటర్వ్యూ బాగా చేసినా అయిదు వేకెన్సీలున్నా నాకు

## 'అంతర్యం'

ఉద్యోగం రాలేదు."

"మురళి అంత నమ్మకంగా చెప్పాడే!? ... వాళ్ళాఫీసరు ఇంటర్వ్యూ జరిగే రోజుకి రాలేదేమో? ఇంటర్వ్యూ బోర్డులో వారే గన్క వుండి వుంటే నీకు ఉద్యోగం వచ్చేదేమో? పాపం మురళి శ్రమ తీసుకుని మరో ఆఫీసర్ ద్వారా ప్రయత్నం చేసినా రాలేదంటే మన దురదృష్టం!" బాధగా చలపతి.

"ఉద్యోగం రాకపోవడం మన దురదృష్టం కాదు నాన్నా! ఆ మురళిని కలియడం వల్లే ఇలా అయింది. తనను కలియకుండా – తను చెప్పినట్లు చేయకుండా వుండి వుంటే ఇలా జరిగుండేది కాదు. ఇంటర్వ్యూకి ముందు మురళి సెక్షనాఫీసరు సెలక్షన్ బోర్డులో వున్నారో లేదో తెల్సుకున్నా బావుండేది.

ఒకవేళ ఆ ఆఫీసర్ లేకుంటే – మెరిట్‌కి ప్రాధాన్యంలేని రోజులివి. గన్క – మరొకరి ద్వారా ప్రయత్నించినా బావుండేది. మీ మీదున్న నమ్మకంతో గ్రుడ్డిగా ఆ మురళిగాడి వలలో పడిపోయాను."

"మురళేం చెయ్యగలడ్రా? వాళ్ళాఫీసరు ఊర్లో లేడుగా? ..."

"అక్కడే పొరబడ్డాం నాన్నా మనం! మురళి ఆఫీసర్ ఇంటర్వ్యూకి రెండు రోజులు ముందుగానే ఆఫీసు పని ముగించుకుని ఇక్కడికి వచ్చేశారు. అలా వచ్చేస్తారన్న విషయం మురళికి తెలియందేమీ కాదు. వారుండరని – తనేమీ చేయలేనని – మరో ఆఫీసర్‌తో చెప్తానని – రచయితగా నన్ను నేను పరిచయం చేసుకోవద్దని గట్టిగా నొక్కి చెప్పడంలోని వాడి 'అంతర్యం' ఇప్పుడు నాకు పూర్తిగా అర్థమైంది."

"అసలు జరిగిందేమిటో చెప్పరా! అర్థమై చావటంలేదు."

"మురళి డిప్లొమో ఇంజినీర్. టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుకి ఆ అర్హత చాలు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌నైనా నాకు ఉద్యోగం రాలేదు."

"ఎందుకిలా జరిగింది?"

"మంచి ఉద్యోగం వస్తే గ్రాడ్యుయేట్లు బయటకు పోతారని వాళ్ళ ఆఫీసర్ చెవిలో ఇల్లు కట్టుకుని పోరాడు మురళి."

"మనల్ని ధైర్యంగా వుండమని – నిన్ను ఇంటర్వ్యూ బాగా చేయమని ఉద్యోగం వచ్చేలా చేస్తానని ఎంతో నమ్మకంగా చెప్పికూడా మురళి ఎందుకిలా చేశాడు!?..."

"తానింత వరకూ ఏకైక రచయితగా ఆ ఆఫీసులో వెలిగిపోతున్నాడుగా? నాలాంటివాళ్ళు ఆ సెక్షన్‌లో వుంటే తనకున్న పరపతి – గౌరవం తగ్గుముఖం పడ్తాయేమోనన్న భయం! వందలకొద్దీ కథలు రాసినా తనకింత వరకూ – ఏ కథకూ బహుమతి రాలేదన్న అసూయ!"

"నిజంగానా!?? ..."

"అవున్నాన్నా! నాకున్న అర్హతల ముందు మురళి దిష్టిబొమ్మై పోతాడన్న భయమే – ఆ సెక్షన్లో నే చేరితే వాడి హోదాకు భంగం వాటిల్లుతుందన్న బెంగ – అసూయతోనే నా దారికి అడ్డు వచ్చాడా రాస్కెల్!" అంటూ శ్రీధర్ కోపంగా బయటకు వెళ్ళిపోయాడు.

చలపతి జరిగింది తెల్సుకుని దిగ్భ్రమతో శ్రీధర్ వెళ్తున్న వేపు చూస్తుండిపోయాడు. □